# సిసిఆర్‌సి కార్డుల పంపిణీకి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్



**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుండటంతో కౌలురైతులకు సిసిఆర్‌సి కార్డులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి తహశీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిత్యావసర సరుకుల పంపిణీ, సిసిఆర్‌సి కార్డులు, తదితర వాటిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 1606 సిసిఆర్‌సి కార్డులు మాత్రమే పంపిణీచేశారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 30వేల సిసిఆర్‌సి కార్డుల లక్ష్యాన్ని జూలై మాసాంతంలోగా పంపిణీచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజాభిప్రాయాలను మెరుగుపరచాలని సూచించారు. దీపం పథకం క్రింద గ్యాస్‌సిలిండర్లకు రసీదులో ఉన్న ధరకంటె ఎక్కువధరను గ్యాస్‌డెలివరీ బాయ్స్ తీసుకుంటున్నారన్నారు. దీనికి ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తున్నదన్నారు. అధిక ధరలు వసూలు చేయకుండ దృష్టి సారించాలన్నారు. సంబంధిత గ్యాస్ డెలివరీ ఏజెన్సీలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని తహశీల్దార్లు, ఆర్‌డిఓలను కలెక్టరు ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. రైతుల నీటిపన్ను వసూలుకు సంబంధించి వివరాలను అప్‌డేట్ చేయాలన్నారు. రైతులు నీటిపన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. సదరు నగదు ద్వారానే కాలువల నిర్వహణ పనులు చేపట్టే అవకాశముంటుందని కలెక్టరు సూచించారు. ఈ సమీక్షలో జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ ఎఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయం

- భారీ నిరసన ర్యాలీలో పాల్గొన్న ప్రజలు
- మాజీ ఎమ్మెల్యే గంగుల




**ఆళ్లగడ్డ, జూన్ 4, ప్రభాతవార్తః**

ఎన్నికల ముందు ప్రజలకు అలివికాని హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను విస్మరించి వెన్నుపోటు పొడిచిందని రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెప్పడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ అన్నదాతకు అండగా దగాచేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎంపీడిఓ కార్యాలయం వరకు వెన్నుపోటు దినంగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రజలకుచేస్తున్న మోసాల వినతిపత్రం ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతి రత్నకుమారికి అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకురాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వెన్నుపోటు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రజలు వీరిని ఎందుకు ఎన్నుకున్నామా అంటూ విసిగి వేసారిపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టెందుకు భవిష్యత్తులో తమ పార్టీ ప్రజలకు అండగా మరిన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేతలు భూమా కిశోర్‌రెడ్డి, గంధం రాఘవరెడ్డి,ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, నియోజకవర్గంలోని అని న్రప్రాంతాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైసలు ఇస్తేనే..పని..!?

- రైతులను రాబందుల్లా పీక్కు తింటున్న రెవెన్యూ అధికారులు.
- అన్నీ ఉన్నా ముడుపుల కోసం చిక్కులు.
- కొన్నదైనా సొంతమైన ఆన్లైన్ కోసం ముడుపులు ఇవ్వాల్సిందే.
- ముడుపులు ఇస్తే చనిపోయిన వారి పేర్లు కూడా ఆన్లైన్లో..?



**రెవెన్యూ కార్యాలయంలో పనులు జరగాలంటే ముడుపులు ఇచ్చుకోక తప్పటం లేదని కొందరు రైతన్నలు వాపోతున్నారు. భూ రికార్డులు ఆధారంగా రీ సర్వే చేసి రైతులకు భూ సమస్యలను పరిష్కరించేందుకు రి సర్వే నిర్వహించారు అయితే ఈ రీ సర్వేను ఆసరాగా చేసుకున్న కొందరు వీఆర్వోలు వారసత్వ భూములను వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేసేందుకు.. పాత డాక్యుమెంట్లు కావాలని అవి తెస్తేనే మీ పేరు ఆన్లైన్లో పేర్లు నమోదు అవుతాయని లేదంటే మిగులు భూమిగా ఉంటుందని రైతులను ఇబ్బందులు పెడుతూ.. తీరా లెక్క అప్ప చెప్పిన వారికి ఎటువంటి డాక్యుమెంటు లేకున్నా.. పేర్లు ఆన్లైన్లో పేర్లు నమోదు చేసి రైతుల దగ్గర నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్లు.. ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారసత్వ ఆస్తులు వారు సాగులో ఉన్నా.. రెవెన్యూ అధికారుల రికార్డులో వారి పెద్దల పేర్లు ఉన్నా.. నీ దగ్గర ఏమి ఉందని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతుల ఆరోపిస్తున్నారు.**

**ఆదోని జూన్ 4 ప్రభాతవార్త :**

ఆదోని డివిజన్ పరిధిలోని రాగి మాన్ గ్రామానికి చెందిన శివన్న అనే రైతు అన్నదమ్ములు నలుగురు ఉండగా ఇందులో ఇద్దరికీ పూనాలో ఉండే ఆస్తులు ఇవ్వాలని ఒప్పందం రాసుకున్నాం అయితే మూడో వ్యక్తి చనిపోయిన వారిపై విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ఆన్లైన్లో పేరు నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేశారని ఆదోని సబ్ కలెక్టర్కు పిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు డబ్బులు తీసుకొని చనిపోయిన వారికిపై కూడా పట్టాదారి పాస్ పుస్తకం మంజూరు చేశారంటే రెవిన్యూ అధికారుల ముడుపుల భాగవతం ఏ స్థాయిలో ఉందని ఇట్టే అర్థమవుతుందని రైతన్నలు ఆరోపిస్తున్నారు.

డివిజన్ పరిధిలోని నందవరం మండలం లోని జింకల గణేష్ అనే వ్యక్తి పెదనాయన జింకల రామచంద్రప్ప తన ఆస్తిని ఆయన చనిపోయిన తర్వాత తన ఆస్తి మొత్తం తమ్ముడు కుమారుడైన జింకల గణేష్ కు చెందాలని వీలునామా రాశారు. రాసిన వీలునామా ఆధారంగా జింకల గణేష్ అనే వ్యక్తిపై ఆన్లైన్ లో పేరును చర్చేందుకు ఇబ్బందులు పెడుతున్నారని స్వయానా సోమవారం ఆదోని సబ్ కలెక్టర్కు కార్యాలయంలో జరిగే పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన ఫలితం మాత్రం శూన్యం. ఆన్లైన్లో పేరు చేర్చినందుకు అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులు రూ లక్షలు ముడుపులిస్తే తమ పేరును ఆన్లైన్ లో చేరుస్తామని అన్నట్లు ఆ బాధితుడు ఆరోపిస్తు న్నాడు. అధికారులు అడిగిన స్థాయిలో ముడుపులు ఇవ్వడానికి తన దగ్గర డబ్బులు లేవని చేసేదేమీ లేక కార్యాలయం చెట్టు తిరిగిన ఫలితం శూన్యమని పంట సాగు జీవనం కొనసాగిస్తున్నాడు.

పాసుబుక్ మంజూరు చేయాలంటే ముడుపు ఇవ్వాల్సిందే. ఉక్కుమ్ జారీ చేసిన ఓవిఆర్ఓ. సహజంగా రైతులు వారసత్వ భూములను వారి పిల్లలకు ఆస్తి పంపకాలు చేస్తారు. కొందరు ఆస్తి విభాగాలను అగ్రిమెంట్ రాసుకొని విభాగాలు చేసుకుంటారు. మరికొందరు వారి పిల్లలకు రిజిస్ట్రేషన్లు చేయిస్తారు. ఇలా పలు విధాలుగా ఆస్తి పంపకాలు విభాగాలు చేసుకుంటారు. వారు విభాగాలు చేసుకున్న ఆస్తులను ఆన్లైన్లో వారి పేర్లను చేర్చేందుకు మరియు పట్టాదారు పాస్ పుస్తకం కోసం. మీ సేవ లేదా సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటారు.

• వివరాలు 2లో



# శ్రీమఠంలో ఘనంగా వాదీంద్ర తీర్థుల ఆరాధన



**మంత్రాలయం, జూన్ 4, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతులైన శ్రీ వాదీంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ వాదీంద్ర తీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తులమధ్య రథోత్సవం నిర్వహించారు. మంగళ హారతులు ఇచ్చి భక్తులను ఆశీర్వదించారు. ప్రవచన మంటపంలో పండితులచే ప్రవచనాలు వినిపించారు. పీఠాధిపతి భక్తులకు తమ అనుగ్రహ సందేశాన్ని ఇచ్చారు. తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్లు ఎస్‌కె. శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి తదితరులు పాల్గొన్నారు.



# సంగమేశ్వరం వద్ద పెరుగుతున్న కృష్ణా జలాలు

**కొత్తపల్లె, జూన్ 4, ప్రభాతవార్తః**

సప్తనదుల సంగమేశ్వరంలో కృష్ణాజాలు పెరుగుతున్నాయి. గత నెలలో ఎగువన కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి వరద ప్రభావం ఎక్కువ అవుతుంది. దీంతో శ్రీశైల జలాశయ నీటి మట్టం 833.9 అడుగులకు చేరుకుంది. అందువల్ల జలాశయం వెనుక జలాలు అయిన కృష్ణానది జలాలు సప్తనది సంగమేశ్వరంలో క్రమేపి కృష్ణా జలాలు పెరుగుతూ ప్రాచీన ఆలయం తాకేందుకు సిద్దమయ్యాయి. ఆలయ ముఖమండపం వద్ద వున్న మెట్ల భాగానికి కృష్ణా జలాలు చేరాయి. మరికొద్ది రోజుల్లో ఆలయం నీటిలో మునిగిపోతుందని దూర ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివస్తున్నారు.



# శ్రీశైలం నియోజకవర్గంలో వెన్నుపోటు దినం విజయవంతం

: మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి



**ఆత్మకూరు, జూన్04, ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం మైందని వైసిపి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వెన్నుపోటు దినోత్సవం సందర్బంగా ర్యాలీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున్న నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్బంగా ప్రజలకు ఇచ్చిన హమీలు ఏ ఒక్కటి నేరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున్న హాజరు కావడంపై హర్శం వ్యక్తం చేశారు. గౌడ్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు తరలి వెళ్లి రెవెన్యూ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని విదాలుగా అండగా నిలచిన ప్రభుత్వం వైసిపి అని కొనియడారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హమీలు నేరవేర్చకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భూవనేశ్వరరెడ్డి, కుందూరు శివారెడ్డి,

వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, మండల అధ్యక్షులు రాజామోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు పాణ్యం పార్వతి, రంగస్వామి, పాన్ బాష, దరగమ్మ, బోయ లక్ష్మమ్మ, షఫివూన్, మేరమ్మ, మోమిన్ ముస్తాఫ, జయకృష్ణ, మారుబోతుల విజయ్‌కుమార్, కరివేన సురేష్, కృష్ణాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, ముష్టపల్లె రవినాయక్, తదితరులు పాల్గోన్నారు.

# నిత్యావసర సరుకుల పంపిణీపై డీలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- శిరువెళ్లలో కలెక్టర్ రాజకుమారి గణియా ఆకస్మిక తనిఖీలు



**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**

మధ్యాహ్నం 12గంటల నుంచి గంటలవరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యావసర సరుకుల పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి డీలర్లను ఆదేశించారు. బుధవారం మండలకేంద్రమైన శిరువెళ్లలోని ప్రభుత్వ చౌకదుకాణం, తహశీల్దారు కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. శిరువెళ్లలోని ప్రభుత్వ చౌకదుకాణంలో స్టాక్‌నిల్వలను పరిశీలించి ఎంత పంపిణీచేశారు. ఇంకా ఎంత పంపిణీచేయాల్సి ఉందన్నది స్టాకు రిజిష్టరులో పరిశీలించారు. ప్రతి చౌకదుకాణం వద్ద ఉయదం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు, సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటలరకు రేషన్‌కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. దుకాణం పనిచేసే వేళల ఏర్పాటు దుకాణం వద్ద ఏర్పాటుచేసుకోవాలన్నారు. కార్డుదారులకు నిత్యావసర సరుకుల పంపిణీ పారదర్శకంగా పంపిణీచేయాలని డీలర్లను ఆదేశించారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సమయం అయిపోయిన మందులను పంపిణీ చేయకుండ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయన్నది ఆరా తీశారు. వార్డులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తహశీల్దారు కార్యాలయన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. సమస్యలపై అందిన దరఖాస్తులను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దారును కలెక్టరు ఆదేశించారు. మార్గంలో గ్యాస్ డెలివరి చేసే బాయ్ నుంచి బిల్లులను పరిశీలిస్తూ గ్యాస్ ధర కంటె అధికంగా వసూలు చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మరోసారి ఇలాజరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీలను తహశీల్దార్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ లోపాలు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఎమ్మిగనూరులో (వెన్నుపోటు) దినం భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు

**మోసపూరిత ప్రభుత్వ తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ అవగాహన ఎమ్మిగనూరు వైసిపి ఇంచార్జీ బుట్టా రేణుక**



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 04 ప్రభాతవార్త :**

టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఖివెన్నుపోటు దినంఖి సందర్భంగా బుధవారం ఎమ్మిగనూరులో ఇంచార్జీ బుట్టా రేణుక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగ అధ్యక్షులు వై.రుద్ర గౌడ్, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ వీరితో పాటు వేలాది మంది పార్టీ శ్రేణులు పాల్గొని నినాదాలతో కూటమి ప్రభుత్వ తీరును ఖండించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్, 143 హామీల అమలుపై విఫలమై ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరోనా రాష్ట్రంలో ఇబ్బంది పెట్టినా మానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రతి వర్గాన్ని నిరాశపరిచింది. రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం ఖిరైతు భరోసాఖి, విద్యార్థుల కోసం ఖివిద్యా దీవెనఖి, ఖివసతి దీవెనఖి, మహిళల కోసం ఖిఆడబిడ్డ నిధిఖి, తల్లికి వందనం, నిరుద్యోగులకు భృతి వంటి పథకాలన్నీ ఊహలకే పరిమితమయ్యాయి. ఈ మోసపూరిత ప్రభుత్వ తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా తమ గళాన్ని వినిపించుకుంటున్నాం అని బుట్టా రేణుక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత అధ్యక్షులు శివప్రసాద్, నందవరం మండలం నాయకులు శివప్ప గౌడ్, గోనెగండ్ల మండలం నాయకులు నగేష్ నాయుడు, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేషప్ప, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రధాని ప్రత్యేక చొరవతో గ్లోబల్ డిజిటల్‌గా భారత్

- బ్రిక్స్ శిఖరాగ్ర మహిళాఫోరంకు నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి నాయకత్వం



**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి :**

దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక చొరవ, ముందుచూపు వల్లనే డిజిటల్ ప్రగతికి, గ్లోబల డిజిటల్ లీడరుగా భారత్ నిలిచిందని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్‌సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి బుధవారం అన్నారు. బ్రెజిల్‌లోని బ్రెసిలియా నగరంలో జరిగే 11వ శిఖరాగ్రసభ పార్లమెంటరీ మహిళా ఫోరంనకు బైరెడ్డిశబరి నాయకత్వం వహించారు. ఈ సందర్బంగా శబరి మాట్లాడుతూ సమ్మిళతవృద్ధి, స్థిరమైన అభివృద్ధి, అంతర్ పార్లమెంటరీ సహకారాన్ని ప్రోత్సహించడానికి బ్రిక్స్ భాగస్వామ్య దేశాల అధ్యక్ష అధికారులు, పార్లమెంటేరియన్లతో కలిసిన ప్రతినిధుల బృంధం సమావేశాల్లో పాల్గొనడం, అందులో మహళా పార్లమెంటేరియన్ ప్రతినిధులకు తాను న్యాయకత్వం వహించడం మధుర జ్ఞాపకమనా న్నరు. కనెక్టివిటి, ప్రపంచ అవసరం, పర్యావరణ బాధ్యత, డిజిటల్ ఎకో సిస్టం బ్రిక్స్ భాగస్వామ్యదేశాల లక్ష్యాలు కావాలని అందులో మహిళా పార్లమెంటు సభ్యుల బాధ్యత పెరగాలని ఎంపి డా.బైరెడ్డిశబరి కోరారు.

# 4 డ్రోన్ కెమెరాలు అందజేసిన అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం

**కొలిమిగుండ్ల, జూన్ 4, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం బుధవారం రోజు పోలీస్‌శాఖకు సుమారు రూ.7 లక్షల విలువచేసే నాలుగు డ్రోన్ కెమెరాలను జిల్లా ఎస్పీకి అందజేశారు. జిల్లా పోలీస్‌శాఖలో డ్రోన్ వ్యవస్థ బలోపేతం కానుంది. ఇప్పటికే ప్రతి డివిజన్‌కు డ్రోన్ వినియోగంచ గల నైపుణ్యం గల పోలీసులను నియమించడంతో పాటు వారికి డ్రోన్ కెమెరాలను ఇచ్చి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మరిన్ని డ్రోన్ కెమెరాలు పోలీస్‌శాఖకు అందజేయడంతో నిఘా పటిష్టం అవుతుంది. ఈడ్రోన్ కెమెరాలు అందజేసే కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం ప్రతినిధులు మరియు కొలిమిగుండ్ల సిఐ ఎం రమేష్‌బాబులు పాల్గొన్నారు.



# ఆదోనిలో వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమం విజయవంతం

- నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులు, మహిళలు, యువత
- వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూదన్

**ఆదోనిలీగల్/ఆదోని, జూన్04, ప్రభాతవార్త;** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం ఆదోని పట్టణంలో వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వందలాది సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పట్టణంలోని ఎస్కేడీ కాలనీ నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయానికి పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో తరలివెళ్లి నిరసన తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూదన్, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దేవా నేతృత్వంలో కార్యాలయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ వినీత్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. హామీలు ఇచ్చి నేటికీ యేడాది గడిచినా టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు పరచడం విస్మరించిందన్నారు. గత ఎన్నికల్లో ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో పాటు చాలా హామీలను ప్రజలకు



గుప్పించిందన్నారు. నేడు సంక్షేమ పథకాలను అమలు చేయకుండా, విద్యుత్ చార్జీలు, ఆస్తి పన్నులు పెంచేసి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా, నిరుద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలతో కలిసి కూటమి ప్రభుత్వంపై సమస్యలపై పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు తాయన్న, వేణు, దానం, ఈరన్న, రఘునాథ్‌రెడ్డి, వై.పి.గంగాధర్, అమాన్, కిషోర్, సందీప్‌రెడ్డి, నాగరాజు, కామాక్షి తిమ్మప్ప, మహిళా నాయకురాళ్లు మంజుల, లక్ష్మి, జిలేకాబీ, కల్పవల్లి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# నగరంలో 2.38 లక్షల మందికి యోగా శిక్ష..

: నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ




**కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 4 ప్రభాతవార్త** బుధవారం నగరంలోని 137 సచివాలయాల పరిధిల్లో 2,38,192 మంది పౌరులకు, మూడు విడతల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక అదనపు ఆర్జీవి కృష్ణ తెలిపారు. బుధవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా ఖజానా వద్ద అదనపు కమిషనర్ స్ట్రీట్ యోగాలో పాల్గొని, ఆసనాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో 2,19,377 లక్షల మందిని యోగా యాప్‌లో నమోదు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదేశించగా, ఆ సంఖ్యకు దాటి 2,38,192 మంది యోగా ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికీ ఆయా సచివాలయ పరిధిలో కార్యదర్శుల ద్వారా మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, తొలి దశ ప్రక్రియ ఇప్పటికే జరుగుతుందని చెప్పారు. వారంలోగా 2.38 మందికి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా యోగా యాప్‌లో నమోదు చేసుకున్న వారంతా ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న మెగా యోగా డే కార్యక్రమంలో పాల్గొనాలని అదనపు కమిషనర్ కోరారు.అనంతరం లక్ష్మీపురం, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అదనపు కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధం అందించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు రానీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, యోగా సంఘం కార్యదర్శి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం

- ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్



**ఆదోనిలీగల్, జూన్04, ప్రభాతవార్త;** ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యం అక్రమంగా తరలకుండా ఉక్కుపాదం మోపుతామని ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పెద్దతుంబళం గ్రామంలో హరిజన అనిల్ అనే వ్యక్తి అక్రమంగా కర్ణటక మద్యాన్ని విక్రయిస్తూ పట్టుబడ్డాడని తెలిపారు. సదరు వ్యక్తి వద్ద నుంచి మూడు కర్ణాటక మద్యం బాక్సులను స్వాధీనం చేసుకుని, అదే గ్రామానికి చెందిన మద్యం సరఫరాదారుడైన నక్కల సురేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని అమ్మినా, సరఫరా చేసినా అలాంటివారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణా కార్యక్రమం



**గడివేముల, జూన్04, ప్రభాతవార్త;** మండలంలోని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహులకు బుధవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని గడివేములలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ-2 రాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ వాసుదేవగుప్త అధ్యక్షతన శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వంట నిర్వాహులకు భోజనం వండేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనాన్ని తగిన శుభ్రతతో అందించాలని సూచించారు. విద్యార్థుల నుంచి, వారి తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన..

- ప్రజలు కంటి జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వైద్యాధికారి రాఘవేంద్రరెడ్డి




**గడివేముల, జూన్04, ప్రభాతవార్త;** కర్నూలు విశ్వభారతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కర్నూలు గాయత్రి ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గని గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా డాక్టర్ రాఘవేంద్రరెడ్డి కంటి సమస్యలతో బాధపడుతున్న దాదాపు 50 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వారి సమస్యకు పరిష్కారం తెలియజేశారు. ప్రజలు కంటి జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కళ్లలో దుమ్మూ, ధూళి పడినప్పుడు ఎక్కువగా నలపరాదన్నారు. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అలాగే ఆపరేషన్ అవసరమైన వారిని ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ అధ్యక్షుడు యం.విజయ్, బూత్ ఇన్‌చార్జి యం.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకులాల్లో సీట్ల సంఖ్య పెంచాలి



**కర్నూలు విద్య, జూన్ 4, ప్రభాతవార్తః** అంబేద్కర్ గురుకులాల్లో సీట్ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఎ) ఆధ్వర్యంలో జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్ నాగార్జున పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రతి సంవత ్సరం ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు వేలాది మంది విద్యార్థులు అంబేద్కర్ గురుకులాల్లో చేరేందుకు ధరఖాస్తు చేసుకున్నారు. కానీ అందరికి సీట్లు లబించడం లేదు. దీంతొ తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇది పేద కుటుంబాలకు భారంగా మారిందన్నారు. ఉమ్మడి జిల్లాలో కొత్తగా మరిన్ని గురుకుల్లాలు ఏర్పాటుచేసి మరింత మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గురుకులాల్లో అప్లయి చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కేటాయించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం నేరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐసా నాయకులు ప్రదిప్, బాలు పాల్గొన్నారు.

# రేపు ఐఆర్ జిల్లా కార్యాలయం ప్రారంభం



**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి** ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు ఐఆర్ఎ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ సమాజ హితవుకోసం అనునిత్యం పరితపించే వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఐఆర్ఎ పనిచేస్తుందన్నారు. శుక్రవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఐఆర్ఎ కార్యాలయాన్ని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ప్రారంభిస్తారన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ఐఆర్ఎ కార్యాలయం అనునిత్యం అందుబాటులో ఉంటుదన్నారు. యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్క విలేకరికి ప్రభుత్వ పథకాలు, వృత్తిలో స్వేచ్ఛ కల్పించడమే లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో పాత్రికేయుల సంరక్షణ వారి నా ్యయమైన హక్కులను కాపాడేందుకు ఐఆర్ఏ పనిచేస్తుందని తెలిపారు.

# బక్రీద్‌లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

**గోనెగండ్ల, జూన్, 4, ప్రభాతవార్త**

బక్రీద్ పండుగను ముస్లిం లు మత సామరస్యంతో ప్రశాంత ంగా జరుపుకోవాలని అలా కాకుండా మత ద్వేశాలను రెచ్చకొట్టేవిధంగా అల్లరి మూకలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మిగనూరు డివిజన్ డీఎస్పీ ఉపేంద్రబాబు,సీఐ విజయభాస్కర్ అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణం నందు హిందు,ముస్లిం పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ ఈ నెల 7 వతేదిన బక్రీద్‌ను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.సామాజిక మాద్యమాలలో కుల,మతాలను రెచ్చగొట్టే సమాచారం పంపరాదని అలా పంపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని మతాల వారు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో



# పైసలు ఇస్తేనే..పని..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** దరఖాస్తు చేసుకున్న తర్వాత..వారి దగ్గర ఉన్న దస్తవిధుల జిరాక్సులను విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు అందజేస్తారు. అప్లికేషన్ వారు ఇచ్చిన డాక్యుమెంట్లను పరిశీలించి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంటుంది. కానీ కొందరు విఆర్వోలు మాత్రం వారు మీ సేవలో దరఖాస్తు చేసిన అప్లికేషన్ నంబర్లను కొందరు రిజెక్ట్ చేయిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక విఆర్వో అయితే మీరు పాస్ పుస్తకం దరఖాస్తు చేసుకున్నారు కదా నేను మీ పొలం వెరిఫికేషన్ కొరకు మీ పొలం దగ్గరకు వస్తాను మీ పొలం వెరిఫికేషన్ చేసిన తర్వాత మీరు డబ్బులు ఇస్తే పై స్థాయి అధికారులకు డబ్బులు ఇచ్చి పట్టాదార పాస్ పుస్తకం మంజూరు చేస్తానని లేదంటే మీకు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు కాదన్న స్థాయిలో ఆ రెవెన్యూ అధికారి ఓ రైతును ఇబ్బందులకు గురి చేసినట్లు ఆరోపణ. ఆ రెవెన్యూ అధికారి రి సర్వేలో కూడా పై స్థాయి అధికారులకు ముడుపులు ఇవ్వాలంటూ అలా ఇస్తేనే మీ పేర్లు ఆన్లైన్లో నమోదు అయితాయని వారసత్వం అసలున్న చాలామంది రైతుల దగ్గర నుండి రూ వేలలో పై స్థాయి అధికారులు పేర్లు చెబుతూ డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మీకు పాస్ బుక్ మంజూరు కావాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే అని తనకంటూ గ్రామంలో ఒక ప్రత్యేక ఏజెంటును ఏర్పరచుకొని వారు చెప్పిన ఏజెంటును కలిసి మూడు ఇస్తే తప్ప పనులు జరగని వైనం. అధికారి ఆ స్థాయిలో వసూళ్లు చేస్తున్నారంటే ఆ రెవెన్యూ అధికారి ఏ స్థాయిలో ఆదాయం ఉందని ఇట్టే అర్థమవుతుంది.ఆ రెవెన్యూ అధికారి పాస పుస్తకాల మీదే కాదండోయ్ ఎన్ ఏ లు కూడా చేయిస్తానని ఒప్పందం కుదుర్చుకొని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి పై స్థాయి అధికారులతో మాత్రం వీళ్లు మా వాళ్ళే తమ బంధువులని అని చెబుతూ పనులు చేయించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ పైసలిస్తే ఏ పనైనా అవుద్ది లేదంటే అన్ని కరెక్టుగా ఉన్న పనులు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కొందరు రైతులు వాపోతున్నారు. రెవెన్యూ వ్యవస్థలో ఇలాంటి కొందరు రెవెన్యూ ఆఫీసర్లు ఉండటంవల్ల రెవెన్యూ వ్యవస్థకే మచ్చ పడుతుందని ఇప్పటికైనా పై స్థాయి అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.

# వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరిలో జాప్యం వద్దు-సబ్ కలెక్టర్



**గోనెగండ్ల, జూన్, 4, ప్రభాతవార్త**

రేషన్ డీలర్లు వృద్ధులకు,దివ్యాంగులకు తప్పని సరిగా రేషన్‌ను డోర్ డెలివరి చేయాలని జాప్యం కూడదని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్వభరద్వాజ్ రేషన్ డీలర్లుకు ఆదేశించారు.బుధవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడిలోని 16వ రేషన్ షాపును సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు.షాపుకు సంబంధించి రేషన్ కార్డు దారులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఇంతవరకు ఎంత మందికి రేషన్ పంపిణీ చేశారు.ఇంకా ఎంత మందికి రేషన్ పంపిణీ చేయాల్సి ఉంది ఎందుకు ఆలస్యం అవుతుందని డీలర్‌ను ఆరా తీశారు.దివ్యాంగులకు,65 ఏళ్లునిండిని వృద్దులకు ఎంత శాతం ఇంటికి వెళ్లి సరుకులు పంపిణీ చేశారని ప్రశ్నించారు.డీలర్ ఇప్పటి వరకు తక్కువ శాతం డోర్ డెలివరి చేసినందుకు సబ్ కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.రేపటిలోగా 100శాతం డోర్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు.రికార్డులను పరిశీలించారు.స్టాక్ ఎంత ఉన్నది తెలుసుకున్నారు.చెక్కర ఇతర రేషన్ వస్తువుల నిల్వలను పరిశీలించారు.రికార్డులలో ఉన్న స్టాక్‌కు సరిపోయిందా లేదా అని తనిఖీ చేశారు.అలాగే స్థానికంగా ఉన్నరేషన్‌కార్డు దారులతో మాట్లాడారు.రేషన్ సక్రమంగా అందుతుందా లేదా,బియ్యం నాణ్యత ఏలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.అలాగే షాప్ ఉదయం 8గంటల నుంచి మధ్యహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తప్పని సరిగా తెరిచి ఉంచాలని షాప్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీలర్‌ను ఆదేశించారు. తహశీల్దార్ కుమారస్వామి,శ్రీనివాసరాజు,శిరీషా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నిర్బంధ విముక్తి దినం



**గోనెగండ్ల, జూన్, 4, ప్రభాతవార్త**

వైసీపీ ఆరాచక నిర్బంధ సంకెళ్లను తెంచి ఏపీ ప్రజలకు గత ఏడాది జూన్ 4న కూటమి ప్రభుత్వం విముక్తి కలిగించిన రోజని అలాగే వైసీపీ కి గొడ్డలి పోటు దినం అని గోనెగండ్ల మండల టీడీపీ యూత్ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి నాయుడు, నాగరాజు, సందీప్‌నాయుడు, జయపాల్,వినోద్‌గౌడ అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మిగనూరు,కర్నూలు ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు.మాజీ సీఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలితో హత్య చేసినట్లు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ 2024 జూన్ 4న వైసీపీ ప్రభుత్వం కు చమరగీత పాడిన రోజని సీఎం ప్రజలకు వైసీపీ రాక్షన పాలన నుంచి విముక్తి లభించిదన్నారు.వైసీపీ నాయకులు ప్రజా తీర్పుకు విరుద్దంగా జూన్4న వెన్నుపోటు దినం అటు నిరసన తెలపడం సిగ్గు చేటన్నారు.మాజీ సీఎం జగన్ తన తల్లి,చెల్లి,బాబాయికి వెన్నుపోటు ఎవరు పొడిచారో ఏపీ ప్రజలకు బాగా తెలుసునని ఎద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం చేసిన పలు అవినీతి పనులను గురించి వారు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బేతాళ బడేసాబ్,రామాంజినేయులు, నూరఅహ్మద్, సత్యంస్వామి,హైచ్ కైరవాడి ఎస్సీ సెల్ నాయకుడు పెద్దయ్య,బాబునాయుడు,లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో వీధి వీధి అభివృద్ది చెందుతున్న పారిశుద్ద్యం



**కొలిమిగుండ్ల, జూన్ 4,ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గతంలో మెయిన్ రోడ్డులో మాత్రమే చెత్తనుసేకరించేవారు. ఇప్పుడు వీధి వీధికి పంచాయితీ కార్మికులువచ్చి చెత్తబుట్టలో వేయమని ఇంటింటికి వచ్చి చెత్తను సేకరించడం జరిగింది. ఇదేవిధంగా ప్రతి వీధిలో చెత్తను పంచాయితీ కార్మికులు సేకరించడం వల్ల గ్రామంలోని పురవీధులన్ని క్లీన్‌గా ఉంటాయని కొలిమిగుండ్ల నివాసులు తెలిపారు

# కూటమి సుపరిపాలకు ఏడాది వేడుకలు



**ఆళ్లగడ్డ, జూన్ 4, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం కొణిదేల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో జనసేన వీర మహిళలు సుపరిపాలనకు ఏడాది అని రంగవల్లులతో సంబరాలుచేశారు. అనంతరం రంగవల్లు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈసందర్భంగా మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ప్రజల స్వేచ్చను హరించి భయ బ్రాంతులకు గురిచేసే వారు ఏవరైనా రాక్షసులతో సమానమని వైసీపీ రాక్షస నాయకులను ఇంటికి పంపిన రోజు అని అందుకే వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ప్రజలకు సుపరి పాలన అందించే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది సంబరాలుచేసుకునే సంక్రాంతి పేదల జీవితాల్లో వెలుగు నింపే దీపాళి ఈరోజు అన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి మొదలైంది అనేవిధంగా సంక్రాంతి వాతావరణాన్ని తీసుకువస్తు ముంగిళ్ళల్లో వీర మహిళలు, రంగోలిలో పాల్గొన్నారని తెలిపారు.సాయంత్రం నాలుగు రోడ్ల సర్కిల్ నందు అబివృద్ధి లేక అల్లాడుతున్న ఆంధ్ర రాష్టానికి దీపావళి మొదలైన రోజుగా బానసంచా కాల్చి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో జనసేన వీర మహిళలు, జనసేన నాయకులు రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, కుమార్, గుర్రప ్ప, నరేంద్ర గౌడ్, జగదీష్, రామయ్య, సుధాకర్, చైతన్య, మధు, శంకర్, సుబ్బారెడ్డి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా



**కొత్తపల్లె, జూన్ 4, ప్రభాతవార్తః** అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్, పాములపాడు ఎస్ఐ సురేష్‌లతో కలిసి కార్డెన్ సెర్చ్ చేపటా ్టరు. ఈసందర్భంగా గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఏవరు కూడ మద్యం విక్రయించరాదన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈసోదాల్లో భాగంగా కొక్కెరంచ గ్రామానికి ఈడిగి శ్రీనివాసగౌడ్ అనే వ్యక్తి నుంచి 60 మద్యం క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా నిర్వాహకున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అందులో భాగంగానే 14 ద్విచక్రవాహనాల ధృవపత్రాలు పరిశీలించామన్నారు. వాహనదారులు తప్పకుండా అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. అన్‌లైన్ మోసాలు, మహిళలపై అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2025-26 విద్యాసంవత్సరానికి పాఠశాలలు 12-06-2025 తిరిగి తెరవబడతాయి

**కర్నూలు విద్య, జూన్ 4, ప్రభాతవార్తః** జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలలకు వేసవిసెలవులు, రా ష్ట్ర సిలబస్‌ను అనుసరించి 24-04-2025 నుండి 11-06-2025 వరకు అదేశాలు ఇవ్వడం జరిగింది. 2025-26 విద్యాసంవత ్సరానికి పాఠశాలలు 12-06-2025న (గురువారం) తిరిగి తెరవబడతాయని మేనేజ్‌మెంట్ లేదా కేడర్‌తో సంబంధం లేని ఉపాధ్యాయులందరు 05-06-2025లోపు పాఠశాల సంసిద్ధత కార్యకలాపాలు మరియు సన్నాహక పనుల కోసం తమ పాఠశాలలకు వెళ్లాలని, అన్ని మేనేజ్‌మెంట్ క్యాడర్‌తో సంబంధం లేకుండా హెచ్ఎంలు మరియు టీచర్లు పాఠశాల సంసిద్ధత కార్యకలాపాలు మరియు సన్నాహక పనుల కోసం 05-06-2025 నాటికి తమ పాఠశాలల కార్యకలాపాల్లో పాల్గొనాలన్నారు. ముఖ్యంగా 05-06-2025న వనం మనం కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారులు తెలిపారు.

# వైభవంగా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం



**కొత్తపల్లె, జూన్ 4, ప్రభాతవార్తః** మండల పరిదిలోని బట్టువారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసుంకుల పరమేశ్వరీ పోతురాజు సహిత నాభిశిల విగ్రహా ప్రతిష్ట మహోత్సవం బుధవారం వైభవంగా ప్రారంభించారు. మొదటి రోజు ఉదయం గణపతిపూజ, పుణ్యాహావచనం, యాగశాల ప్రవేశం, కంకణధారణ, సర్వదేవత అవాహనం, యంత్రపూజ, నైవేద్యం, వంటి పూజా కార్యక్రమాలు వేదపండితులు నిర్వహించారు. సాయంకాల సమయంలో అంకురారోపణ, అగ్నిప్రతిష్టాపనం, శాంతిహోమం, జలాధివాసం, ప్రదోషపూజ, మంగళహారతి, తీర్థప్రసాదాల వినియోగం, ఆశీర్వవచనం వంటి విశేష పూజ కార్యక్రమాలు పురోహితులు నిర్వహించారు.


# ఆర్థిక ఇబ్బందులతో తెదేపా కార్యకర్త ఆత్మహత్య

**వెల్దుర్తి, జూన్4, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డులో నివాసముంటున్న తెదేపా కార్యకర్త సంజీవులు(46) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది.కుటుంబసభ్యుల వివరాల మేరకు అతని భార్య మల్లేశ్వరి తన కుమార్తెను చూసేందుకు కుమారుడితో మంగళవారం వెంకట్రాంపల్లికి పోయింది.వారు బుధవారం సాయంకాలం వెల్దుర్తికి చేరుకొని ఇంట్లోకి వెళ్లగా తన భర్త సంజీవులు ఉరి వేసుకొని మరణించినది గమనించి ఆవేదన చెందారు.తమకు ఉన్న ఆర్థిక ఇబ్బందులతో తన భర్త ఇలా చేసుకున్నాడని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సంఘటనపై వెల్దుర్తి పోలీసులకు ఆమె ఫిర్యాదు చేయగా వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# వెన్నుపోటు రాజకీయాలు జగన్‌తోనే .. మొదలయ్యాయి

**– వెన్నుపోటు దినం కాదు .. రాష్ట్రానికి విమోచన దినం**
**– ప్రతిపక్ష వైసీపీపై విరుచుకుపడ్డిన టీడీపీ**



**కోడుమూరు,జూన్ 4, ప్రభాతవార్త :** నాడు అధికారం దక్కలేదనే కారణంతో కాంగ్రెస్ పార్టీని వీడి మరో పార్టీని పెట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన రాజకీయాలను ఏమంటారని కోడుమూరు టీడీపీ నాయకులు ప్రతి స్పందించారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు గంగాధర్ నాయుడు,గోపాల్ నాయుడు,ఇ.రవీంద్ర గౌడ్,ఎల్లప్పనాయుడులు మాట్లాడుతూ ప్రతిపక్ష వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయం ప్రవేశమే వెన్నుపోటుతో ప్రారంభమైందని గుర్తు చేశారు. ఆ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినంతో జనంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రారంభమే వెన్నుపోటుకు నిదర్శనమన్న మారిందన్న విషయాన్ని మరిచారన్నారు. అసలు ఆ పాలనను నచ్చకనే రాష్ట్రప్రజలంతా నేడు ఈ దినంను విమోచన దినంగా బావిస్తున్నారన్నారు. రాజకీయ పదవులందుకునేందుకు అనేక రకాలుగా కుట్ర రాజకీయాలతో జనంలోకి వచ్చిన జగన్ చరిత్ర అంతా ప్రజలకు అర్థమైందని, అందుకు నిదర్శనమే గత ఎన్నికల్లో ప్రజలంతా కేవలం 11 స్థానాలిచ్చి పరిమితం చేసిన విషయం గుర్తుచేసుకోవాలన్నారు. అధికార దాహంతో స్వంత తల్లిని, చెల్లిని వెళ్లగొట్టిన రాజకీయ సంస్కృతికి మరెవ్వరికీ లేవన్నారు. అంతే గాక మరో కుట్ర స్వంత బాబాయిని గొడ్డలితో,మరో కుటిలం కోడి కత్తితో రాజకీయం చేసే వాటిని ఎమంటారని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా విద్వంసక పాలన సాగిందని ఆ పాలనను వద్దనే ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ రాష్ట్రం అంతా సుభీక్షంగా ఉండాలన్నదే కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షగా పెట్టుకున్నారని, ఆ దిశగా అడులేస్తూ ముందుకు సాగిస్తున్న నీతి వంతమైన పాలనపై అడుగులేయ్యడం అది ఒక చంద్రన్నతో సాధ్యమైందన్నారు. రాబోయే నాల్గేళ్లల్లో రా ష్ట్రం అంతా అభివృద్ధి బాటపై రూపురేఖలు దిద్దుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బలరామ్,బడెసా గౌడ్,శంకర్‌రెడ్డి,అనుగొండ రామక్రిష్ణారెడ్డి, భాస్కర్, ధర్మన్న , కల్లపారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ప్రారంభం



**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఎపిసిఎన్ఎఫ్)ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో మూడురోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ జూన్4 నుంచి 6వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని డిపిఎంయు, ఎపిసిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో శిక్షణలో రాష్ట్రస్థాయి శిక్షకులు, జిల్లా స్థాయి శిక్షకులు, డిపిఎంయు సిబ్బంది పాల్గొన్నారు. మొదటిరోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ మాట్లాడుతూ ప్రతిగ్రామరైతు పిఎండిఎస్ పంటను అవలంభించి ఎగ్రేడ్, ఎటిఎం మోడల్స్ అమలు చేయాలనా న్నరు. దీని ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుతాయన్నారు. డివిజన్ స్థాయిలో నిర్వహించే శిక్షణల సమయంలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్ పై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యానవన అధికారి నాగరాజు మాట్లాడుతూ ఉద్యాన పంటల్లోను పిఎండిఎస్ పద్దతులు అమలు చేయడం ద్వారా రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మరింతగా ఆకర్షించవచ్చునన్నారు. ఇది జీవనవైవిధ్యాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. డిడిఏ చెన్నయ్య ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విస్తరణ కోసం వ్యవసాయ, అనుబంధ శాఖలన్ని కలిసి టీం వర్క్‌గా పనిచేయాలని పిలుపునిచ్చింది. ఈ శిక్షణ ద్వారా శిక్షకులుగా తయారవుతున్న సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు. తదుపరి కార్యక్రమంగా జిల్లాలోని రైతుసేవాకేంద్రాల సిబ్బందికి జూన్ 12, 13, 14, అలాగే 19,20,21తేదీల్లో రెండు విడతలుగా డివిజన్ స్థాయి శిక్షణలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ సందర్భంగా ఇవిసి విజయకుమార్ స్పెషల్‌చీఫ్ కార్యదర్శి రాజశేఖర్, వ్యవసాయ, ఉద్యాన శాఖ డైరెక్టర్లు ఢిల్లీరావు, శ్రీనివాసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ఎటిఎం అండ్ ఎగ్రేడ్ మోడల్స్, పిఎండిఎస్ అండ్ ఆర్‌డిఎస్, 365 రోజుల పంటకవరేజ్, జీవామృతం తయారీ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రరెడ్డి, అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్‌సలాం, కన్సల్టెంట్ రాజేశ్వర్, ఎడిఎ సరళమ్మ, ఎఓలు, ఎన్ఎఫ్ఎఎస్ జిల్లా స్థాయి శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు చిరుధాన్యాలను పండించాలి

**– భారత్ మిల్లెట్ శాస్త్రవేత్త సంగప్ప**

**మంత్రాలయం,జూన్ 4,ప్రభాతవార్త:**



ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులు తప్పకుండా తమ పొలాల్లో చిరుధాన్యాలను పండించాలని భారత్ మిల్లెట్ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త బి.సంగప్ప అన్నారు.బుధవారం మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు మండల వ్యవసాయాధికారి జీరాగణేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులుచిరుధాన్యాలైన కొర్ర,సజ్జ పంటలను యాజమాన్య పద్ధతిలో పండించాలన్నారు.నూతన సాగు పద్దతుల గురించి ఏడిఏ వెంకటేశ్వర్లు రైతులకు తెలియజేశారు.రైతులు మంచి దిగుబడులు సాధించడానికి అవసరమైన సలహాలు,సూచనలను కెవికె శాస్త్రవేత్త మౌనిక తెలిపారు.అదేవిధంగా మిరప,ఉల్లి.పత్తి పంటలపై సస్యరక్షణ గురించి వివరించారు.ప్రభుత్వం రైతులకు అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలను తెలియజేశారు. కంది,శనగ,పత్తి మరియు సాయిల్ శాంపుల్ కలెక్షన్ ,లిటరేచర్ , ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విఏఏలు శ్రీనివాసులు ,విజయ్,సుభాష్, సాయివంశీ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మంచిరోజులు వచ్చి ఏడాది పూర్తయింది



**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:**
నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఎవి.కాంప్లెక్సు నందు బుధవారం జనసేన ప్రధాన పార్టీ కార్యాలయంలో జనసేపార్టీనాయకులు రాచమడుగుచందు, సుందర్ ఆధ్వర్యంలో సుపరిపాలన మొదలై ఏడాది గడిచిన సందర్భంగా కార్యక్రమాన్ని జనసైనికులు, వీరమహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళలు పాల్గొని ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించి అందరికీ ఆనందాన్ని పంచారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాక్షసపాలన కొనసాగిందని, ప్రజలు ఎన్డీఏ కూటమిని ఆదరించి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోకు సంబంధించి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరింతమెరుగైన సుపరిపాలన అందించి ప్రజలందరినీ అన్నివిధాలా ఆదుకుంటుందని రాచమడుగు చందు తెలిపారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెనాలికి వెళ్లి రౌడీలకు మద్దతుగా వారికి సానుభూతి తెలిపేందుకు వెళ్లడం చాలా హేయమైన చర్య అని అనా న్నరు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారు, యువకులను ఏవిధంగా మభ్యపెడుతున్నారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సంజీవరాయుడు, రాచమడుగురాంబాబు, జనసైనికులు శివశేఖర్, రాజు, చిన్నా, పార్టీ వీరమహిళలు రాచమడుగు లక్ష్మిదేవి, జ్యోతి, మల్లేశ్వరి, ఆశా ఉషా, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యఘర్ సోలార్‌పై అవగాహన కార్యక్రమం

**వెలుగోడు, జూన్ 4, ప్రభాతవార్తః**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర ్యఘర్ సోలార్ కార్యక్రమంపై వెలుగోడు సబ్ స్టేషన్ నందు ఎఈ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ఈఈ శ్రీనివాసరెడ్డి, ఏడిఈ సుబ్రమణ్యంలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సూర్యఘర్ విజ్లియోజన ప్రతియొక్క కజ్యూమర్‌కు అవగాహణ కల్పించాలి ్సన బాధ్యత విద్యుత్ సిబ్బందిపై ఉందన్నారు. కంజ్యూమర్‌లు 2 కిలోవాట్స్ సోలార్ ఏర్పాటు చేసుకోవాలంటే దాని కాస్ట్ రూ.1,59 లక్షలు, అందులో డౌన్ పేమెంట్ రూ.16 వేలు, బ్యాంకు లోన్ రూ.1,43,000లు, అందులో ప్రభుత్వ సబ్సిడి రూ.60 వేలు, కంజ్యూమర్ కేవలం రూ.83 వేలు కట్టాల్సి ఉంటుంది. దీని ద్వారా 250 నుంచి 270 యూనిట్లు జనరేట్ అవుతుంది. కంజ్యూమర్ వాడుకున్న తరువాత మిగిలిన యూనిట్స్ ప్రభుత్వమే కొనలుగోలు దాని అమౌంట్‌ను కంజ్యూమర్‌కు అందజేస్తుందన్నారు. అలాగే 3 కిలో వాట్స్ ధర రూ.2.29 లక్షలు, కాగ కంజ్యూర్ డౌన్ పేమెంట్ రూ.29 కట్టగా బ్యాంకు లోను రూ.2 లక్షలు ఇస్తుందని అందులో ప్రభుత్వం రూ.78 వేలు పోగా మిగిలిన బ్యాలెన్స్ రూ.1,22,000లు కట్టాల్సి ఉంటుందన్నారు. దీని ద్వారా 400 నుంచి 420 యూనిట్లు ఉత్పత్తి అవుతుందన్నారు. కావునా ప్రతిఒక్కరు డోర్ టు డోర్ వెళ్లి కంజ్యూమర్‌లకు అవగాహన కల్పించి అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రతిఒక్కరు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కంజ్యూమర్‌లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిపేతురు సిఎస్ఐ ఆలయం 20వ వార్షికోత్సవ వేడుకలు

**రుద్రవరం, జూన్ 4, ప్రభాతవార్త:**



మండలపరిధిలోని పెద్దకంబలూరు గ్రామంలో ఈనెల 6,7,8 తేదీల్లో పరిపేతురు సిఎస్ఐ ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోయే కార్యక్రమానికి అందరికీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వతేదీన ఆలయ ప్రతిష్ఠపండుగ, కాంపొండువాల్ ప్రారంభోత్సవం నిర్వహిస్తామన్నారు.8న పరుగుపందెంలు , చెక్కభజన కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం క్రైస ్తవ యువజన నాట్యమండలి వారితో శ్రీచంద్రశీలవిజయం నాటకప్రదర్శన ఉంటుందన్నారు. 8న ప్రభు ఆరాధన, ఆరుపండ్ల విభాగంలో వృషభరాజముల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటిబహుమతి రూ.40వేలు, రెండవబహుమతి రూ.30వేలు, మూడువబహుమతి రూ.20వేలు, నాలుగవ బహుమతి రూ.10వేలు, ఐదవబహుమతి రూ.5వేలు, ఆరవబహుమతి రూ.3వేలు అందజేస్తామని కమిటీ సభ్యులు



తెలిపారు. గాడిద పందెంలు, ట్రాక్టర్ రివర్స్ పందెంలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవానికి హాజరయ్యే భక్తులకు నిర్వాహకులు భోజనవసతి కల్పిస్తున్నారన్నారు. ముఖ్యఅతిథులుగా యర్రం ప్రతాప రెడ్డి, యర్రంనర్సి రెడ్డి, ఎస్ఐ వరప్రసాద్‌లు హాజరువుతు న్నారని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రత్తంగా ఉండాలి

**– వైద్యాధికారి వెంకటేశ్వర్లు – కోటకొండలో ప్రజలకు టీబీపై అవగాహన**

**దేవనకొండ, జూన్04, ప్రభాతవార్త;**



క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని కోటకొండ గ్రామంలో టీబీ ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా టీబీ నిర్ధారణ కోసం గళ్ల పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉన్నవారు, గళ్లలో తెమడ మరియు రక్తం పడడం, ఛాతిలో నొప్పి, ఆయాసం, శ్వాస ఆడకపోవడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, శరీరంలో ఇతర భాగాల్లో వాపు, కణితలు ఉన్న వారు తప్పనిసరిగా ఆస్పత్రిలో టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి దీర్ఘకాలిక జబ్బులు కేన్సర్, హెచ్ఐవీ రోగులకు, షుగర్, బీపీ రోగులకు, పొగతాగే వారికి, ఆల్కహాల్ సేవించే వారికి, పోషకాహారలోపం ఉన్న వారికి, టీబీ వ్యాధి ఉండి మందులు వాడిన వారి కుటుంబ సభ్యులకు కూడా గళ్ల పరీక్ష చేయడం జరుగుతుందన్నారు. ఆరు నెలలపాటు టీబీ రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. అలాగే రోగి ఖతాలో ప్రభుత్వం రూ.వెయ్యి నగదును జమ చేస్తుందన్నారు. ఈనెల 6వ తేదీన మండలంలోని తెర్నెకల్ గ్రామంలో టీబీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ రంగస్వామి, సర్పంచ్ లింగన్న, టీబీ సూపర్‌వైజర్ వీరన్న, ఆరోగ్య పర్యవేక్షకులు మద్దిలేటి, ఎంఎల్‌హెచ్‌పీ మల్లేష్, 104 సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పంటలమార్పిడి, విత్తనశుద్ధితో అధిక దిగుబడులు

**చాగలమర్రి, జూన్ 4, ప్రభాతవార్త:**



పంటలమార్పిడి విత్తనశుద్ధితో రైతులు వ్యసాయాన్ని వ్యాపారంగా మలుచుకుని అధిక ఆదాయం పొందాలని వ్యవసాయ అధికారులు సూచించారు. బుధవారం మండలంలోని డి.వనిపెంట మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామాల్లో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ, భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కృషి విజ్ఞానకేంద్రం యాగంటిపల్లె ద్వారా వికసిత కృషి సంకల అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డా.వెంకటేశ్వర్లు, కెవికె శాస్త్రవేత్త రవిగౌడ్, మండల వ్యవసాయాధికారి రంగనేతాజీలు మాట్లాడుతూ రైతులు కేవలం వ్యవసాయం మాత్రమే కాకుండ అనుబంధ రంగాలైన పశుపోషణ, ఉద్యాన వంటి వాటిపై దృష్టి సారించి వ్యవసాయం వ్యాపారంగా మార్చుకుని అధిక ఆదాయం పొందాలన్నారు. ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలను వివరించారు. ఇందులో భూసార ఆధారిత ఎరువులు యాజమాన్యం, విత్తనశుద్ధి, పంటలమార్పిడి, అంతరపంట విధానాలపై వివరించారు. మొక్కజొన్న, కంది, వరి పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తనశుద్ధి, తెగుళ్లు, పురుగుమందుల యాజమాన్యపద్ధతులపై అవగాహన కల్పిచారు. అలాగే వ్యవసాయశాఖ అందిస్తున్న ప్రభుత్వపథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వంటగది,పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**జూపాడుబంగ్లా, జూన్ 4 ప్రభాతవార్త:**



మండలంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పట్టిష్టంగా అమలు చేయాలని మండల విద్యాశాఖాదికారులు మద్దిలేట్టి,శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నిర్వహకులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలన్నారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు భోజనం తిన్న తరువాత వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు శుభ్రం చేయాలన్నారు. వంట నిర్వాహకులు వంట నిర్వాహణకు ముందు స్నానం చేసి యూనిఫాం తప్పక ధరించి శుభ్రంగా వుండాలన్నారు. విద్యార్థుల హాజరు ప్రధానోపాధ్యాయుల అనుమతితో విద్యార్థులకు సరిపోవునట్లు భోజనం,గుడ్లు,చిక్కిలు పంఫిణీ చేయాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా విద్యార్థుల శారీరక,మానసిక ఎదుగుదల సాధ్యమన్నారు. విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తుందనా న్నరు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రాధమ్మ, సిఆర్‌పి కిరణ్, వంటనిర్వాకులు పాల్గొన్నారు

## వెన్నుపోటుకు తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ నాయకులు



**సంజామల, జూన్ 4, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు కార్యక్రమానికి ఆకుమల్ల వైఎస్సార్‌సీపీ నాయకులు గౌరిగారి నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంజామల మండలం నుండి అధిక సంఖ్యలో వైఎస్సాసీపీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈసందర భ్ంగా వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ అద్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి పిలుపు మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సంజామల మండలం ఆకుమల గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మాలిక్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రచార విభాగ జోనల్ ఇంచార్జి పోచా శీలారెడి తదితరులు పాల్గొన్నారు.

## పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**–చాగలమర్రి ఎస్ఐ సురేష్**

**చాగలమర్రి, జూన్ 4, ప్రభాతవార్త:**



ఈనెల 7న జరిగే బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని చాగలమర్రి ఎస్ఐ సురేష్ కోరారు. బుధవారం మతపెద్దలతో పోలీస్‌స్టేషన్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు ప్రశాంతతకు ప్రతీక అని అలాంటి పండుగలను ప్రశాంతతో భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగకాయలను సద్వినియోగం చేసుకోవాలి

**– టీడీపీ నాయకులు**

**దేవనకొండ, జూన్04, ప్రభాతవార్త;**



ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న సబ్సిడీ వేరుశనగకాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, మలకన్న, దేవనకొండ సర్పంచ్ భర్త బండ్లయ్య, చాంద్‌బాషా, మస్తాన్, సుభాన్, నరసింహులు అన్నారు. ఈ మేరకు బుధవారం దేవనకొండలోని రైతుసేవా కేంద్రంలో రైతులకు సబ్సిడీ వేరుశనగకాయలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన వెంటనే రైతులకు సబ్సిడీ వేరుశనగ కాయలను సిద్ధం చేసి అందించడం సంతోషంగా ఉందన్నారు. రైతులు వేరుశనగకాయలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు చీరలు బహుకరించిన జనసేన నాయకులు

**వెలుగోడు, జూన్ 4, ప్రభాతవార్తః**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటి సిఎం కొణిదేల పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు వెలుగోడు పట్టణంలో ముగ్గుల పోటీలు జనసేన పార్టీ మండల నాయకులు షాలు బాష, సీనియర్ నాయకులు ధూపం అభిమన్యుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈపోటీల్లో పది మంది మహిళలు పాల్గొని వారి ప్రతిభను చాటారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరిని విజేతలుగా ప్రకటించి వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హేమలత, అంజనేయులు, చంద్రమోహన్, తదితర మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలి

**చాగలమర్రి, జూన్ 4, ప్రభాతవార్త:**



ఈనెల 5న నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి అధికారులు, సిబ్బంది తప్పకుండ హాజరు కావాలని డిప్యూటీ ఎంపిడిఓ తెహరాహుస్సేన్ కోరారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కార్యదర్శులు, పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకే నామ్ ఏక్ పేడ్ అనే పేరుతో ప్రతి గ్రామపంచాయతీ యందు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. 200 నుంచి 260 మొక్కల వరకు నాటే కార్యక్రమం చేపట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు బషీర్, ఎంసిఓ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డకు బైకుర్యాలీగా బయలుదేరిన శ్రీరంగాపురం వైకాపా నాయకులు

**రుద్రవరం, జూన్ 4, ప్రభాతవార్త:**




ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి ఆదేశాలమేరకు బుధవారం రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం గ్రామం నుంచి ఆళ్లగడ్డలో నిర్వహిస్తున్న వెన్నుపోటు దినోత్సవంలో భాగంగా బైక్‌ర్యాలీని విజయవంతం చేయడానికి అధికసంఖ్యలో బయ లుదేరామని వైకాపా నాయకులు రమణ, సాయిరెడ్డి, పుల్లారెడ్డి, మధులు తెలిపారు.మండలం లోని పలుగ్రామాల నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు,పెద్దసంఖ్యలో ఆళ్లగడ్డకు బయలుదేరారు.

## క్రీడలు విద్యార్థుల వికాసాన్ని పెంపొందిస్తాయి

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిద్యాల,జూన్ 4,ప్రభాతవార్త:**



క్రీడలు విద్యార్థుల వికాసాన్ని పెంపొందిస్తాయనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం వేసవి పునశ్చరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాయల అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ వేసవి పునశ్చరణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరుగుపందెం, క్యారమ్స్, చెస్, వైకుంఠపాళి, స్కిప్పింగ్, క్రికెట్, స్పూన్ అండ్ లెమన్, మొదలైన క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలోగెలుపొందిన విద్యార్థులకు గురువారం ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సూగూరులో ప్రత్యేక వైద్య శిబిరం

**మంత్రాలయం,జూన్ 4,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సూగూరు గ్రామంలో బుధవారం ప్రత్యేక వైద ్య శిబిరం నిర్వహించారు.మండల వైద్యాధికారిణి డా.గోవిందమ్మ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.వరా ్షకాలం ప్రారంభం అయిన నేపథ్యంలో గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉన్నందున గ్రామంలోని ప్రజలకు ప్రత్యేక వైద ్య పరీక్షలు చేశారు.షుగర్,బిపి,టిబి వ్యాధులకు చికిత ్సలు అందించారు.ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ప్రతిఒక్కరు టిబిముక్త్ భారత్‌కు కృషిచేయాలని డా.సూచించారు.వ్యాధుల నివారణకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాధవస్వామి,ఏఎన్ఎం రాజేశ్వరి ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి

**ఆత్మకూరు, జూన్04,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో సుపరిపాలన మొదలై ఏడాది పూర్తయిందని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీరాములు, మండల నాయకులు అరుణ్‌లు అన్నారు. బుదవారం ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని పుల్లారెడ్డి స్కూలులో ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం గౌడ్ సెంటర్‌లో కేక్ కట్‌చేసి, బాణసంచ పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హరీష్, రాజు, ఖాజా, శ్యామ్, జనసైనికులు మహేష్, అమాన్, రాజశేఖర్, మదు, తదితరులు పాల్గోన్నారు.

## టిబి రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలి




**ఆత్మకూరు, జూన్04, ప్రభాతవార్త:** టిబి రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలని టిబి సూపర్‌వైజర్ రవికుమార్ అన్నారు. బుదవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామం నందు ఎఫ్‌డిపిలో భాగంగా టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ చికిత్స తీసుకోకుండా తప్పిపోయిన వారిని గుర్తించడం, ప్రజలకు క్షయ వ్యాధిపై ఉన్న అపోహాలను తొలగించడం, ఆహారం యెక్క ప్రాముఖ్యతను వివరించడం కార్యక్రమం యెక్క ముఖ ్య ఉద్దేశమన్నారు. క్షయ వ్యాది లక్షణాలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార ్యక్రమంలో 104 సిబ్బంది రవి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు

# యుద్ధంలో ముందుకే వెళతాం..వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు

**- కార్యకర్తలపై అక్రమ కేసులకు భయపడేది లేదు**
**- బిసిలపార్టీ అంటూ బిసిలతోనే అక్రమ వసూళ్ళు**
**- అధికారులు తీరు మార్చుకోవాలి : మంత్రాలయం ఎంఎల్ఏ**



**మంత్రాలయం,జూన్ 4,ప్రభాతవార్త:** మంత్రాలయంలో జరుగుతున్న రాజకీయ యుద్ధంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ముందుకే వెళతామని,వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాల నాగిరెడ్డి అన్నారు. బుధవారం వైసిపి రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపు మేరకు నిర్వ హించిన ప్రజలకు వెన్నుపోటు కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సభలో ఎంఎల్ఏ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మ ంత్రాలయం తదితర నాలుగు మండలాల్లోని వైసిపి నాయకులు, కార్యకర్తలపై అధికార పార్టీ నాయకులు పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు.పోలీసులు అధికార పార్టీ నాయకుల మాటలకు తలొగ్గి వైసిపి కార్యకర్తలపై కేసులు ఎన్నిఅయినా పెట్టుకోండి అందరినీ కాపాడుకొనే బాధ్యత నాదిఅంటూ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు, ముఖ్యంగా పోలీసులు తమతీరును మార్చుకోవాలని తెలిపారు. రాజకీయంలో నేనుచూడని అధికారం లేదు.నేనుచూడని ప్రతిపక్షం లేదు.కావున రాజకీయంలో ఇవన్నీ సర్వసాధారణ మన్నారు. నావద్ద రాజకీయం నేర్చుకున్న అధికార పార్టీ నాయకులు ఇప్పుడు నాకే రాజకీయం నేర్పుతారన్నారు. అధికారులను నాయకులు ఎప్పుడూ గౌరవించడం నేర్చుకోవాలన్నారు.టిడిపి పార్టీ బిసిలపార్టీ అంటూ బిసిలతోనే అక్రమ వసూళ్ళకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.రాష్ట్ర ప్రజలకు ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చిన సిఎం చంద్రబాబు సంవత ్సరం పూర్తిఅయినా హామీలు నె ర వే ర్చ లే ద న్నా ర ు . త ల్లి కి వందన ం,అన్నదాత సుఖీభవ,ఉచితబసు ్స తదితర సంక్షేమ పథకాలను అమలు చేయలేదని విమర్శిం చారు. కావున ప్రజలు ఇప్పటికైనా నిజాలు తెలుసుకోవాలన్నారు.రాబోయేది వైసిపి ప్రభుత్వమే అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,దేశాయ్ ప్రహ్లాదాచారి,రామ్మోహన్‌రెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి, మాధవరం రాజశేఖర్‌రెడ్డి,మైత్రి జగన్నాథ్, గురుమీటి భీంరెడ్డి,బూదూరు జక్కయ్య, సూగూరు లక్ష్మయ్య, గోపినాథ్, మంత్రాల యం సర్పంచ్ భీమయ్య అధిక సంఖ్యలో

# తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలుచేశాం

**- ప్రజాదృష్టిని మళ్ళించడానికే జగన్ ఎత్తుగడలు**
**- మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం,జూన్ 4,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన 70శాతం హామీలను నెరవేర్చినట్లు మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుంభకోణాల నుండి ప్రజాదృష్టిని మళ్ళించడానికే జగన్ ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు.గతంలో సుమారు 85శాతం హామీలకు జగన్ ఎగనామం పెట్టినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి జగన్‌మోహన్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారని తెలియజేశారు.బాబాయిని చంపించి వెన్నుపోటు పొడిచారన్నారు.మద్యపాన నిషేదంపై ప్రజలకు జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు.ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే రూ.4000 పెన ్షన్ అందించామన్నారు.దీపం పథకంలో భాగంగా మూడు సిలిండర్‌లను ఉచితంగా అందించామన్నారు.రాష్ట్రంలో సిసిరోడ్లు వేశామన్నారు.మత ్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించామన్నారు.కల్లుగీత కార్మికులకు 10శాతం మద్యం దుకాణాలను కేటాయించా మన్నారు. సోలార్ విద్యుత్ పథకంలో భాగంగా బిసిలకు రూ.98 వేల రాయితీలు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల కలెక్టరేట్‌లో వెన్నుపోటుదినం




**నంద్యాల, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల కలెక్టరేట్‌లో బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు ఇంచార్జి కల్పలతరెడ్డి, ఎంఎల్‌సి ఇసాక్‌బాష, బిపి.నాగిరెడ్డి, దేశంసుధాకరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, నంద్యాల వైకాపా ఉపా ధ్యక్షులు దాల్మీల్ అమీర్, నంద్యాల జిల్లా వైకాపా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కారురవికుమార్ దేవనగర్‌బాష, ముత్యాల ముత్తయ్య, మోహన్, రవి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దాడులు

**- ఐదు వాహనాలు సీజ్**
**- పలు వాహనాలకు జరిమానా విధింపు**



**మంత్రాలయం,జూన్ 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరంలో బుధవారం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆవేష్ అక్రమ వాహనాలపైదాడులు నిర్వహించారు. మాధవరం,మంత్రాలయంలో మొత్తంఐదు వాహనాలను సీజ్‌చేశారు.ఇందులో మూడు టిప్పర్లు కాగా రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు.అదేవిధంగా పలు వాహనాలకు జరిమానాలు విధించారు. అధికలోడు,అనుమతులు లేనివాహనాలను సీజ్‌చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు.వాహన యజమానులు,డ్రైవర్‌లు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరివెంట హెడ్‌కానిస్టేబుల్ అజామ్,హోంగార్డు రామాంజినేయలు తదితరులు ఉన్నారు.

# పంటినొప్పితో పోతే ప్రాణాలు



# హరించారు..!?

**నంద్యాల, జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి** వైద్యోనారాయణ అనే సామెత నేడు వైద్యో ప్రాణాలు హరించో అనే రీతిలో మారింది. పంటినొప్పిని పోతే సూది మందు వేసి ఏకంగా పంటి డాక్టర్లు ప్రాణాలను తీసేస్తూ అ డాక్టర్లు స్కెత స్కోపు ఏకంగా యమపాశముగా మారుతున్నారు. మొన్న సంజామల్లో ఇదే విదముగా పంటి నోప్పి అని పోతే యాంటీబయాటిక్ సూది మంది ఇచ ్చ మహిళ ప్రాణాలు పోవడానికి ఒక అర్‌యండి డాక్టరు కారణముగా నేడు ఏకంగా జిల్లా కేంద్రమైన నంద్యాలలో యంబిబియస్ చేసిన డాక్టరే పంటికి మత్తు ఇంజెక్షన్ ఇవ్వగా ఒక వ్యక్తి మృత్యువాతన పడగా బందువులు అసుపత్రి వద్ద దర్నా చేపటారని సమాచారము. నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంకు కాలనీలో ఓ అసుపత్రి ఉచిత పంటి వైద్య శిబిరము చేపట్టగా బస్టాండు ప్రాంతములో హోటల్ నడిపుకునే జాకీర్ (48) వైద్యం చేయించుకోవడానికి వెల్లారు అయితే అక్కడి డాక్టర్లు పంటినొప్పికి మత్తు ఇంజక్షన్ ఇవ్వడము జరిగిందని తెలుస్తోంది. దీనితో అది వికటించి జాకీర్ మృతి చెందాడని బందువులు అంటున్నారు.అయితే మత్తు మందు నోట్కిఇ వేయగాఅది పని చేయక పోవడముతో మత్తును తిరిగి చెతికి వేసినట్లు సమాచారము దీనితో జాకీర్ మృత్యువాతన పడినట్లు తెలుస్తోంది.దీనితో మృత దేహముతో బందువులు అసుపత్రి వద్ద దర్నా చేపత్తారు.

# మత సామరస్యం పాటిస్తూ పండుగలు జరుపుకొందాం..

**డీఎస్పీ ఉపేంద్ర బాబు**

**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 04 ప్రభాతవార్త :** ప్రజలు మత సామరస్యం పాటిస్తూ బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు. బక్రీద్ పండగ నేపథ్యంలో బుధవారం అన్ని వర్గాల పెద్దలతో స్థానిక పట్టణ పోలీసు స్టేషన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ .. ఎమ్మిగనూరు పట్టణం ప్రశాంతతకు పేరని, అదే



సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పండుగలను శాంతియుతంగా

# గాయమైన రాష్ట్రానికి పసుపు, కుంకుమ రాసిన శుభదినం జూన్ 4-బిసి

**: పేద వాడి నోటికాడి ముద్దను తీసిన వ్యక్తిపై విజయం సాదించిన రోజు**
**: నాశిరకము మద్యంతో పేదల ప్రాణాలు బలికొన్న వ్యక్తిపై విజయం**
**: ఐదేళ్ల జగన్ అరాచక పాలనకు తెరపడ్డ శుభదినము**



**కోవెలకుంట్ల, జూన్ 4,ప్రభాతవార్త** తమకు తమ పిల్లకు ఉజ్వల భవిషత్తు కావాలంటు కట్టలు తెంచుకుని కదనరంగమునకు కదలినట్లు వచ్చి అరాచక పాలనపై యుద్ద బేరి మ్రోగించగా నాశనమైన రాష్ట్రానికి పసుసు, కుంకుమల రాసిన శుభదినముజూన్ 4వ తేదని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి తన అశాబావాన్ని వ్యక్తం చేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు అ పార్టి అద్యక్షులు చేస్తున్న వెన్ను పోటు దినము కాదు ఇది రాష్ట్రాన్ని అన్ని విదాలుగా సర్వ నాశనము చేయగా పేద వాడి కడుపు మండి ఉక్రోషము వైసిపి అరాచక పాలనపై తిరగ బడి యుద్దరంగములో కదం తొక్కిన విదముగా చెయ్యి చెయ్యి కలుపుకుని అరాచక పాలనకు చమరగీ తము పాడిన శుభదినము జూన్ 4వ తేది అన్నారు.గత 5 సంవత్సరాలు అరాచక పాలనలో ప్రజలకు కల్తీ మద్యం సరఫరా చేసి ఎంతో మంది ప్రాణాలు పొట్టన పొట్టుకోగా అ బాదను ఓటు రూపములో చూపించి కనుచూపు మేరలో అ పార్టిని, నాయకులను కనిపించకుండా చేసిన అపురూపము దినము ఇది అన్నారు. అలాగే పేద వాడి నోటికాడి ముద్దను తీసిన వేయగా అప్రతాపమును ఓటు అనే అయుదముతో చీల్చిచండాడిన పవిత్రమైన రోజు జూన్ 4వ తేది అన్నారు. ఒక చాన్సు పేరుతోప్రజలను మభ్య పెట్టి అదికారము రాగనే వారిని ఘోరంగా మోసం చేసిన జగన్‌ను ప్రజలు తమ ఓటుతో తరిమికొట్టిన ఎంతో పవిత్రమైన రోజు ఇది అన్నారు. తమకు తమ పిల్లల ఉజ్వల భవిషత్తు కోసం విజన్ ఉన్న నాయకుడిని ఎన్నుకుని తమ రాష్ట్రం అపహాస్యపాలు కాకుండా ఓటర్లే కాపాడుకున్న పుణ్యమైన రోజఇదని అన్నారు. ముఖ్యంగా 5 సంవత్సరాల పాటు స్వేచ్ఛకు సంకెళ్ల పడిఉండేవని అవి తెగిన శుభదినమన్నారు. 5 సంవత్సరాల పాటు నోరు తెరచి మాట్లాడలేని జన ముకు నోరు తెరుచుకున్న రోజు జూన్ 4వ తేది అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు వెలవడిన శుభదినము ఈ రోజన్నారు. ముఖ్యంగా అంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన శుభదినము ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అదికారంపేరుతో ఊరేగి ఉన్మాదాన్ని ప్రజలు తరిమి కొట్టిన పవిత్రమైన రోజన్నారు. సైకో పాలనకు అంతం పలికి ప్రతి పౌరుడూ స్వేచ్ఛగా ప్రశాంతత పొందిన శుభదినము ఉద్యమంలా ఓట్లేసి తిరిగిరాష్ట్రం లో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు జూన్ 4వ తేదన్నారు. ప్రభుత్వం ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టిగా సంక్షేమం అబివృద్ధి సుపరిపాలనకు నాంది పలికిన రోజన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికులు ఉద్యమాలు, కమ లనాదుల మద్దత్తుతో రాష్ట్రం గెలిచిన శుభ దినము. ఏడాది క్రితము ప్రజలు ఇచ్చిన అదికారాన్ని రాష్ట్ర పునరి ్నర్మాణ బాద్యతగా బావించి ప్రతి రోజూ పని చేస్తున్నామన్నారు.ప్రజల అశలు అకాంక్షల నెరవేర్చేం దుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి సంక్షేమానిన్ర అందిస్తూ అబివృద్ధి పట్టాలెక్కించామన్నారు,. రాష్ట్ర దశ,దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకే ఏడాది పూరి ్తయిన సందర్బముగా నాటి విజయాన్ని గుర్తు చేసు కుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియ చేస్తుమన్నారు. వచ్చే 4ఏళ్లలో మరెన్నో అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు.

# సర్వేలో భూములు తక్కువ వస్తే ఆందోళన చెందవద్దు



**గోనెగండ్ల,జూన్,4,ప్రభాతవార్త** భూములను సర్వే చేసే సమయంలో ఒకరికి తక్కువ భూమి మరోకరికి ఎక్కువ భూమి వచ్చిందని రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్నింటిని సరిచేస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని గంజహళ్లి,పెద్దనేలటూరు గ్రామాలలో జరుగుతున్న భూ రీసర్వే పనులకు గాను సబ్ కలెక్టర్ గ్రామ సభలు నిర్వహించారు.రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులు తమ సమస్యలను వారికి తెలిపారు.రికార్డులను తనిఖీ చేశారు.గంజహళ్లి గ్రామంలో భూసర్వే పనులకు గాను ఆరు మంది సర్వేయర్లను ముగ్గురు వీఆర్వోలను నియమిస్తున్నామని ప్రతి రోజు రైతుల సమక్షంలో భూ సర్వేలు చేస్తామని తెలిపారు.అలాగే పెద్దనేలటూరు గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించారు. రైతుల నుంచి వినతులు స్వీకరించారు.భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సర్వేలు చేస్తున్నామన్నారు. 2023లో వివిధ కారణాల వల్ల రీ సర్వే పనులు పూర్తి స్థాయిలో జరగలేదని తెలిపారు.భూములను సర్వే సమయంలో కొంత ఎక్కువ వచ్చినట్లు సమస్య మా దృష్టి కి తీసుకువస్తే ఆ సమస్యను తప్పక పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ కుమారస్వామి,శ్రీనివాసరాజు,రీ సర్వే డిటి శిరీష్ పలు గ్రామాల వీఆర్ఓలు,సర్వేయర్లు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో జనసేన పార్టీ శ్రేణుల సంబరాలు

**- పాతబస్టాండ్‌లో బాణసంచా కాల్చి,కేక్ కట్ చేసే కార్యక్రమం చేపట్టారు..**

**వెల్దుర్తి,జూన్4,ప్రభాతవార్త** వెల్దుర్తి పట్టణంలోని పాతబస ్టాండ్‌లో కర్నూలు జిల్లా జనసేన ప్రోగ్రాం కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి ఆధ్వర్యంలో జనసేన పార ్టీ శ్రేణులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా వారు బాణసంచా కాల్చి,కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు నాయకల్లు బాబ్జి మాట్లాడుతూ డిప్యూటీ సిఎం,జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ సంబరాలు మండలంలోని వెల్దుర్తితో పాటు అన్ని గ్రామాల్లో జనసేన సైనికులు,వీరమహిళలు,పార్టీ కార్యకర్తలు జరుపుకున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన ఏర్పడి ఏడాది,పీడ విరగడై ఏడాదిని పురస్కరించుకొని రాష్ట్ర,జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు చేశామన్నారు.రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలను ప్రజలకు అందేలా తాము కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జనసేన ప్రోగ్రాం కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి,జనసేన పార్టీ నాయకులు గోవర్ధనగిరి రవి,రత్నాపల్లి రమణ,మల్లెపల్లి రాజు,నరేంద్ర,నేశ బ్రహ్మయ్య,ఉపేంద్ర,బోయినపల్లి హరి,మధు,ఘనీ,జాకీర్‌బాష,సత్యరాజ్,సంజీవ్,గిరి,సుంకన్న,ఆనంద్,



# అబద్ధపు హామీలతో మోసం చేసిన.. తెలుగుదేశంపార్టీకి ప్రజలు బుద్ధిచెబుతారు

**- ఆలూరు ఎంఎల్ఏ బుసినెవిరుపాక్షి**




**ఆలూరు రూరల్, జూన్ 4, ప్రభాతవార్త** ఎన్నికల ముందు అమలుచేయలేని అబద్ధపు హామీలతో అధికారంలోనికి వచ్చి మోసం చేసిన తెలుగుదేశంపార్టీకి, రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు బుద్ధిచెబుతారని ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి అన్నారు. రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు ఆలూరులో బుధవారం వెన్నుపోటు దినోత్సవంలో భాగంగా కార్యకర్తలు, నాయకులతో వైఎస్ఆర్ కార్యాలయం నుంచి బైకు ర్యాలీగా రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాల పేరుతో రాష్ట్రప్రజలను మోసం చేశారన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాలుతో పాటు హామీ ఇవ్వని పథకాలు మరిన్ని అమలుచేస్తామని చెప్పి అమలుచేయలేదన్నారు. ప్రజలను మోసం చేసిన తెలుగుదేశం పార్టీకి రానున్న రోజుల్లో ఓటుతో ప్రజలు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అధికారంలోనికి వచ్చి ఏడాది పూర్తయినా ఒరిగిందేమి లేదన్నారు. అమ్మఒడి, ఉచితబస్సు, ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని చెప్పి అమలుచేయలేదన్నారు. సంపద సృష్టిస్తామన్న చంద్రబాబు ఏమి సంపద సృష్టించారని అడిగారు. తెలుగుదేశం పార్టీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెన్నుపోటు దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలనుంచి ఆలూరుకు చేరుకుని కార్యక్రమాని ్న విజయవంతం చేసిన వారికి ఎంఎల్ఏ బుసినెవిరుపాక్షి కృతజ్ఞ్ఞతలు తెలియజేశారు. దేవరకొండ జెడ్‌పిటిసి కిట్టు, ఆస్పరి జెడ్‌పిటిసి దొరబాబు, ఆలూరు మండల మల్లికార్జున, మాజీ ఎంపిటిసి భాస్కర్, యువనాయకులు రాజు, ఎస్‌కె.గిరి, సాయి, మహిళలు మంగమ్మ,రమణమ్మతో పాటు కమ్మరిచేడు మహిళలు పాల్గొన్నారు.

# విధ్వంసకారుడిని తరిమికొట్టి.. విజనరీకి స్వాగతం చెప్పిన సుదినం



**కర్నూల్ హాస్పిటల్ జూన్4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని జగన్ ఓర్చుకోలేకపోతున్నాడు. జగన్ ఎప్పుడూ నేరస్తులు, హంతకుల పక్షమే తప్ప, ప్రజల పక్షం కాదు... ఓటమిని జీర్ణించుకోలేక కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్.. వైసీపీ ఉడత ఊపులకు భయపడేవారు ఇక్కడ ఎవ్వరూ లేరు... రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని కూడా చైర్మన్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఈ రోజు మాట్లాడటం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, విధ్వంసకారుడు జగన్మోహన్ రెడ్డికి సెలవు చెప్పి, విజనరీకి ఈ రాష్ట్ర ప్రజలు స్వాగతం పలికిన సుదినం జూన్4 అని అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాజధానిని నిర్వీర్యం చేశారు. పోలవరాన్ని గోదావరిలో ముంచారు. పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుండి తరిమేశారు. విధ్వంసం నుండి వికాసం వైపు చంద్రబాబుగారు రాష్ట్రాన్ని ముందుకు నడపడాన్ని జీర్ణించుకోలేక జగన్మోహన్ రెడ్డి, వైసీపీ విషం కక్కుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా శవం ఉంటే, రౌడీషీటర్లు, సంఘవిద్రోహ శక్తులు జైలుకు వెళితే తప్ప ఏపీకి రానటువంటి జగన్ నేడు వెన్నుపోటు గురించి మాట్లాడుతున్నాడు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రజల కోసం ఉద్యమాలు చేయడం సహజం. ప్రజాపోరాటాలు చేసేవారు ఇచ్చే పిలుపు కూడా ఒక స్థాయిలో ఉంటుంది. కానీ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని, నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసే విధంగా వెన్నుపోటు దినోత్సవంగా పిలుపునివ్వడం జగన్ రాక్షస, సైకో, నేరపూరిత మనస్తత్వానికి నిదర్శనం. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం. మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలతోనే .. అందలమెక్కిన బాబు

**- ఏడాదిల్లోనే బోర్లా పడిన కూటమి పాలన**
**- వైసీపీ నేత కోట్ల హర్ష విసుర్లు**
**- వెన్నుపోటు నిరసనకు కదిలొచ్చిన శ్రేణులు**



**గూడూరు,జూన్ 4, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత,కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ అరంగ్రేటమంతా గత 1995వ ఏటా నుంచి వెన్నుపోటు రాజకీయాలతో ఆరంగ్రేటం చేశారని కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి విమర్శనాస్త్రాలను సంధించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా తలపెట్టిన వెన్నుపోటు దిన కార్యక్రమాన్ని బుధవారం నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో కోట్ల హర్ష సారథ్యంలో సాగించిన ఈ కార్యక్రమానికి ఊరురా శ్రేణులు భారీ స్థాయిలో తరలొచ్చి కూటమి పాలనపై గళమిప్పారు. ముందుగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన వైసీపీ శ్రేణులు గూడూరులో పట్టణంలో బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు చేస్తూ ర్యాలీల్లో కూటమి పాలనపై పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని మారుమ్రోగించారు. ఆ తరువాత స్థానిక పాతబస్టాండు దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహంకు నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఇక్కడకొచ్చిన జన సందోహం మధ్య కోట్ల హర్ష ప్రసంగించారు. ఏడాది పాలనల్లోనే కూటమి పాలన గాడితప్పిందని, ఇచ్చిన హామీలను తొంగలోతొక్కి ప్రజలను మభ్యపెట్టడానికి రెడ్ బుక్ పాలనతో రాష్ట్రాన్ని భయభ్రాంతులను చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనల్లో తమ నేత జగనన్న పాలనలో 3 లక్షల కోట్ల అప్పులుతెస్తే ప్రస్తుత కూటమి పాలనల్లో ఏడాదిల్లోనే లక్షన్నర కోట్ల అప్పులతో పాలన సాగిస్తున్నారన్నారు. అభివృద్ధి పేరుతో



తెచ్చే అప్పులతో కేవలం అమరావతి ప్రాంతాన్నే అభివృద్ధి చేస్తూ మిగతా ప్రాంతాలను అందకారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇలా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంకు ముందు మాట అదికారంలోకి వచ్చాక మరో మాటతో దాట వేస్తూ ప్రజలకిచ్చిన హామీలను మాత్రం గాలికొదిలేశారన్నారు. దీంతో బాబు హామీలల్లో ప్రజలకిచ్చిన సూపర్ సికు ్స పథకాల ఊస్సే లేదని, ఎన్నికల ప్రచారంలో నీకు .. నీకు... 15వందల రూపాయలిస్తానని మహిళలకు ఇచ్చిన ఆడపిల్లల నిధి ఎక్కడని ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరి మాటలతో అధికారం చేపట్టిన బాబు రాజకీయ చరిత్ర అంతా ప్రజలకు అర్థమైందన్నారు. ఎన్నికల ముందు ఒక మాట అధికారం రాగానే మరో మాటగా ప్రజలను వంచించడమే బాబు నైజమన్నారు. ఇలా కూటమి పాలనంతా వెన్నుపోటు రాజకీయాలతో పాలన సాగిస్తున్నారని ఎద్దవాచేశారు. ఇలాంటి పాలనతో ఏడాదిల్లోనే కూటమి ప్రభుత్వ వైఖరిపై ప్రజలంతా విసుగుచెందారని కుట్రలు కుతంత్రాలతో పాలన సాగించే బాబు పాలనకు చరమగీతం పాడే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. అనంతరం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో వైసీపీ నేతలు పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల వైసీపీ నాయకులు మాజీ శాసన సభ్యులు ఎం.మణిగాంధీ,వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, మండల అధ్యక్షులు సునీత,అస్లాం,జులపాల వెంకటేశ్వర్లు,లక్ష్మన్న,ఎల్. వెంకటేశ్వర్లు, పత్తిరంగడు,సత్యాలు,మొండిగేరి గిడ్డయ్య, ఖలీల్ భాష,మద్దిలేటి, కుమార్, బజారి, విజయ్ ,మదార్, నాగలాపురం నరసింహారెడ్డి,మహేశ్వరరెడ్డి,బరుసు రఘునాథ్‌రెడ్డి,రమేష్‌నాయుడు,గుజరాతి ప్రవీణ్ కుమార్, రవికుమార్‌రెడ్డి,క్రిష్ణారెడ్డి,ధర్మారెడ్డి,సి.బెళగల్ నాయకులు ఎస్.ఎం భాష,చనుగొండ్ల దౌలత్, బొజ్జిరెడ్డి, మల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి,లింగన్న,రాఘవేంద్రం,లింగమయ్య,మాదులు,క్రిష్ణాపురం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.